


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు 10


## గుంతల మయంగా హయత్ నగర్ బస్టాండ్



హయత్ నగర్, మేజర్ న్యూస్ : నిత్యం వేలాది మంది తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు హయత్ నగర్ బస్టాండ్ కి వస్తుంటారు. కానీ, ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ప్రాంగణం అంతా గుంతల మయంగా మారింది. బస్సులు బస్ స్టాప్ ప్రాంగణంలోకి రావాలంటే సాహసమే అని చెప్పాలి. గుంతలను పూడ్చాలని గతంలోనూ పత్రికల్లో, వివిధ న్యూస్ ఛానల్ లలో వచ్చిన ఆర్టీసీ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా డిపో మేనేజర్, సంబంధిత అధికారులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



### నాలా అభివృద్ధికి నిధులు కేటాయించినా పనుల్లో

# జాప్యం ఎందుకు...

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నాళాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు రంగదామును చెరువు వద్ద నుంచి (ఐడి ఎల్) కూకట్ పల్లి బస్ డిపో వద్ద వరకు నిర్మితమవుతున్న నాలా పనులను పరిశీలించారు... గత ప్రభుత్వంలో కేటీఆర్ ఎన్ఎస్డిపి నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు కామనీ చెరువు నుండి ముళ్ళ కత్వా చెరువు వరకు నాల వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. మిగతా 2లో

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. కొండాపూర్ డివిజన్ పరిధిలోని కావూరి హిల్స్ లో గల శ్రీ మల్లన్న దేవాలయంలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ పాల్గొనిస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , కిట్టు యాదవ్, ఐలేష్ యాదవ్, మనీష్ యాదవ్, సాయి యాదవ్, అహ్మద్ ఖాన్, కాజా మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజులను కాజేస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్తాం

- ఈనెల 20న కాలేజీలను బహిష్కరిస్తున్నాం
- ఎమ్మెల్యేలు ,మంత్రులు కాజేస్తున్నారు
- ఆర్థిక మంత్రి కార్యాలయానికి వెళ్లి బట్టలు ఉతుకుతాం
- 20 నెలల్లో తెచ్చిన 2 లక్షల కోట్ల అప్పుల లెక్కలు చెప్పాలి
- కెసిఆర్ దుర్బేధ్య పాలనకు పట్టిన గతే మీకు పడుతుంది
- విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు
- విదేశాల్లో చదువుతున్న బీసీ బిడ్డల రూ. 20 లక్షల సాయం చెల్లించాలి
- విద్యాశాఖకు బీసీ వ్యక్తిని మంత్రిని చేయాలి
- అవినీతి మంత్రులను తొలగించాలి
- బలహీన వర్గాల బిడ్డలను మిలిటెంట్ పంథాలో తొక్కేస్తున్నారు
- ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టిన గురుకులాలు రద్దు చేయొద్దు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్యార్థుల ఫీజులను మంత్రులు, ఎమ్మెల్యేలు కాజేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన 14 లక్షల మంది విద్యార్థులకు చెందిన ఫీజుల బకాయిల్లో రూ. 20 కూడా విడుదల చేయకపోవడం శోచనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహించాడు. మిగతా 2లో

## సత్వరమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### అధికారులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీ నగర్, సాధుల్లా నగర్ లో సత్వరమే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశించారు. మౌలాలి138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆ కాలనీల వాసులు ఆయనను కలిసి సమస్యను వివరించారు. దీనికి వెంటనే స్పందించిన మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ, సుమారు 12 కాలనీలకు సంబంధించిన ఈ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మిగతా 2లో

## సత్వరమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** అదే విధంగా ఇదే సమస్యపై మల్కాజిగిరి ఎమ్మార్వో తో కూడా ఆయన ఫోన్ లో మాట్లాడారు. తక్షణమే ఆ డ్రైనేజీ కు సంబంధించిన భూమిని కేటాయించాల న్నారు. వెంటనే ఈ పనులు ప్రారంభించాల ని డిఈను ఆదేశించారు. దీనికి సంబంధించి న రూ 80 లక్షల ఫండ్ రిలీజు విషయమై, కమిషనర్ తో మాట్లాడి శాంక్షన్ చేయించా నని మైనంపల్లి హన్మంతరావు తెలిపారు. తమ కాలనీలలో ఏళ్ళ తరబడి అపరిష్కృ తంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన మైనంపల్లి హన్మంతరావుకు, కాలనీ వాసులు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజ న్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, హమీద్, చంద్రకాంత్, షకీల్, ఫైసల్, చరణ్, మల్లేష్, ప్రేమ్, ఇర్ఫాన్, కాలనీవాసులు షేక్ ఫజిలుద్దీ న్, అన్వర్ మహమ్మద్, బసిరుద్దీన్, జుబేర్, యూసుఫ్, సమీ, షాబుద్దీన్, ఉస్మాన్ ఖాద్రీ, మహమ్మద్ అఫ్సరుద్దీన్, బాబుమియా,ఖాజా ఫైజుద్దీన్ మహమ్మద్ అబ్దుల్ రహీం, అశ్రహు స్సేన్, హమీద్, ఫసియుద్దిన్, సయ్యద్ వసీం తదితరులు పాల్గొన్నారు.

### నాలా అభివృద్ధికి నిధులు కేటాయించినా పనుల్లో

# జాప్యం ఎందుకు...

**మొదటిపేజీ తరువాయి...** స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నపాలు విన్నవించినా స్పందించకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రా అధికారులు కూల్చిపోవడం తప్ప ఆపై వచ్చే సమస్యలకి పరిష్కారం లేకుండా పోతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కట్టిన రిటర్నింగ్ వాల్స్ వల్లనే ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నామని తెలిపారు. వర్షాలు వచ్చినప్పుడు హడావుడి చేసే అధికారులు కాస్త ముందుచూపుతో స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి సమస్య రాకుండా చూడాలని తెలిపారు.

ఇప్పటికే 103 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా పనుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు.. ఏదైనా ఇబ్బంది ఉన్నయెడల తనను సంప్రదించాలని.. ఇప్పటికే చాలా ఆలస్యమైందని దీనివల్ల స్వాన్ లేక్ అపార్ట్మెంట్ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందువలన వీలైనంతవరకు త్వరగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మున్సిపల్, వాటర్ వర్క్స్ , జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

### మన్సూరాబాద్ శ్రీకృష్ణ ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ కేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా శనివారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, యాదవ కుల సంఘ యువ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్పొరేటర్ మాట్లాడుతూ మన్సూరాబాద్ గ్రామంలో తన చిన్ననాటి నుండిఎంతో పవిత్రంగా భావించే ఈ ఆలయాన్ని, అప్పటి యాదవ కుల పెద్దలు నిర్మించాలనే సంకల్పం చేశారు. కానీ అప్పటినుండి ఇలానే ఉంది కావున మీ యువత స్ఫూర్తితో ముందుకు వచ్చి మీరు 50 నుండి 100 మందిగా కూడిన సందర్భంగా అందరూ ఒకటిగా "ధన రూపంగా - వస్తు రూపంగా " కలిసికట్టుగా ఎంతో పవిత్రంగా భావించే దేవాలయాన్ని నిర్మిద్దామని, తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ జన్మాష్టమి మన హిందూ సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మంచి మహేష్ యాదవ్, పోలు రాకేష్ యాదవ్, పోచబోయిన వంశీ యాదవ్, వల్లపు శివ యాదవ్, పోచబోయిన నరేష్ యాదవ్, కడారి నవీన్ యాదవ్, కీసబోయిన మహేష్ యాదవ్, గోపు భాస్కర్, బిజెపి నాయకులు లింగ చారి, సిద్దు, పారంద సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో వికలాంగులకు నారాయణ్ సేవా సంస్థాన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు

- ఉచితంగా పోలియో -గుండె ఆపరేషన్లు -కృత్రిమ అవ యవాలు బైసాఖీ-ట్రై సైకిళ్లు అందజేత
- నేడు చంపాపేట్‌లోని మినర్వా గార్డెన్‌లో 800 మంది వికలాంగులకు ఆర్టిఫిషియల్ లిమ్స్‌ల పంపిణీ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: రాజస్తాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్ కేంద్రంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తమ శాఖలను ఏర్పాటు చేసి,పోలియో వికలాంగులకు నిత్యం ఆపన్న హస్తం అందించి,వారికి బుడి,బుడి నడకలు నేర్పించి, వారి కుటుంబాల్లో ఆనందపు హరివిల్లులు కురిపించి,వారి ఆదరణను చూరగొంటున్న సంస్థయే "నారాయణ్ సేవా సంస్థాన్" సంస్థ. ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం పోలియో వ్యాధితో బాధపడుతూ, నడవలేని చిన్నారులకు నడక నేర్పించి,వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. అంతేగాక ఉచితంగా వికలాంగులకు భారీ ఖర్చుతో కూడి గుండె, పోలియో ఆపరేషన్లుసైతం ఉచితంగా అందిస్తున్నారు. "మానవ సేవయే మాధవ సేవ"గా భావించిన పద్మశ్రీ,పూజ్య శ్రీ కైలాష్ మానవ్ సారథ్యంలో దేశ వ్యాప్తంగా తమ సంస్థ సేవా కేంద్రాలద్వారా పోలియో వికలాంగులను అక్కున్న చేర్చుకుని, వారికి కొండంత అండగా నిలిచి వారి జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తుంది. ఉదయ్‌పూర్‌లో నాటిన ఓ చిన్న మొక్క నేడు "ఇంతింతై వటుడింతై" అనే చందంగా ఈ సంస్థ సేవా కార్యక్రమాలు దేశ,విదేశాలకుసైతం విస్తరించి తమవంతు సేవా కార్యక్రమాలకు శ్రీకారంచుట్టింది. ఈ సందర్భంగా ఇసామియాబజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ వారు ఆదివారం ఉదయం చంపాపేట్‌లోని మినర్వా గార్డెన్‌లో ప్రత్యేకంగా ఒకేసారి 800 మంది వికలాంగులకు ఆర్టిఫిషియల్ లిమ్స్‌లను పంపిణీకి ఇక్కడి నిర్వాహకులు సర్వంసిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించి,వారిచేత పంపిణీకి శ్రీకారంచుడుతున్నారు.

**ఇసామియాబజార్‌లో నారాయణ్ సేవా సంస్థాన్ కేంద్రంద్వారా సేవా కార్యక్రమాలు**

కోఠి సమీపంలోని ఇసామియాబజార్‌లో కొందరు సంఘ సేవకులుకల్సి 2000లో నారాయణ్ సేవా సంస్థాన్‌ను ప్రారంభించారు. ప్రారంభంలో రాంకోఠిలోని కచ్చి భవన్‌లో తాత్కలికంగా ప్రారంభించి పోలియో వికలాంగులకు ఉచితంగా సేవలు అందించారు. అనంతరం పోలియో వికలాంగులకు సంస్థ అందిస్తున్న సేవలకు స్పందించి ఏకంగా సుల్తాన్‌బజార్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి, సంఘ సేవకుడు కమల్ నారాయణ్ రాఠీ ఇసామియాబజార్‌లోనున్న తన భవనాన్ని 2002లో ఉచితంగా నారాయణ్ సేవా సంస్థాన్‌కు విరాళంగా ఇవ్వడంతో అప్పటినుంచి ఈ సంస్థాన్ పోలియో వికలాంగులకు మరిన్ని ఉచిత సేవలను అందించడం ప్రారంభించింది. ఈ సంస్థ పోలియో వికలాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు , బైసాఖీలు,పోలియో ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఏకంగా సంస్థా ఖర్చులతోనే రాజస్తాన్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలోని ఉదయ్‌పూర్‌లో ఉచితంగా భారీ ఖర్చుతో కూడిన ఆపరేషన్లు చేయిస్తున్నారు. అంతేగాక నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లుకూడ నిర్వహించి వారి ఆదరణను చూరగొంటున్నారు. పోలియో వికలాంగులకు ఉచితంగా సంస్థ కేంద్ర కార్యాలయంలో సామూహిక వివాహాలనుకూడ అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంది. అంతేగాక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కైలాష్ మానవ్ జన్మదినోత్సవం,సంస్థ ఆవిర్భావం, వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకుని సంస్థ తరపున ప్రత్యేకంగా మహిళలకు,వృద్ధులకు, వితంతులకు ఉచితంగా వస్త్రాలను పంపిణీ చేయడ, కంటి అద్దాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతుంది. ప్రతి బుధవారం ఉచిత పోలియో క్యాంపునుకూడ నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపుద్వారా పోలియో వికలాంగులకు ఏలాంటి అవయవాలు ఆవసరమో గుర్తించి, వారికి తగ్గ అవయవాలను ఇక్కడే ఏర్పాటు చేసిన కృత్రిమ అవయవ కేంద్రంలోనే తయారుచేసి అందిస్తున్నారు. ఇక్కడికి తెలంగాణ రాష్ట్రంనుంచేగాక ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,మహారాష్ట్రల సరిహద్దు ప్రాంతాలనుంచికూడ వైద్య సేవలకోసం ఇక్కడి కి వచ్చి ఉచితంగా తమకు కావల్సిన ఆర్టిఫిషియల్ పరికరాలను అందుకుంటున్నారు. ప్రతి రోజు ఫిజియో థెరపి చికిత్సలు ఉదయం తొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటలవరకు కొనసాగుతుంది. నిరుపేద మహిళలకు,యువతులకు ఉచితంగా స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమాన్నికూడా నిర్వహిస్తున్నారు. ఈ స్కిల్ ట్రేనింగ్‌లో ప్రధానంగా కంప్యూటర్‌లో ఎంఎస్-ఆఫీస్,డేటా అనాలిసీస్,టైలరింగ్‌లో,బాటిక్ డిజైనర్,ఆర్టిఫిషియల్ జెవెల్లరి మేకింగ్‌వంటి శిక్షణకూడ ఇచ్చి,వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతో సహకారం అందిస్తున్నారు.

**పోలియో వికలాంగుల ఆపద్బంధువు పరమ పూజ్యులు డా. శ్రీ కైలాష్ మానవ్**

పరమ పూజ్యులు,పద్మశ్రీ కైలాష్ మానవ్ ఎంతో మొక్కవోని ధైర్యంతో ప్రారంభంలో ఉదయ్‌పూర్‌లోనే సంస్థ కార్యాలయాన్ని సేవా ధృక్పథంతో ప్రారంభించారు. ఆ తర్వాత ఆయన వికలాంగుల సంక్షేమంకోసం చేస్తున్న సేవలను గుర్తించి దేశ,విదేశాలనుంచి ఎన్నో ప్రశంసలు అందుకోవడమేగాక సాక్షాత్తూ భారత ప్రభుత్వం ఆయనను " పద్మశ్రీ "అవార్డుతో ఘనంగా సత్కరించింది. తండ్రి నడచిన అడుగుజాడల్లో ఆయన కుమారుడు డా. ప్రశాంత్ అగర్వాల్‌సైతం నిత్యం పోలియో వికలాంగుల సేవల్లో దేశ వ్యాప్తంగానున్న కేంద్రాలను సందర్శించి , అక్కడి కేంద్రాలు వికలాంగులకు అందిస్తున్న సేవలను పర్యవేక్షిస్తున్నారు.

**దాతల సహయ సహకారాలతో పలు సేవా కార్యక్రమాల నిర్వహణ ....**

ఇక్కడి సంస్థ కార్యాలయంలో నిత్యం పోలియో వికలాంగులకు అందిస్తున్న సేవలన్ని దాతలద్వారానే సమకూరుస్తుంటారు. అందుకోసమే ఈ సంస్థ ప్రతినిధులు ప్రతి ఏటా దాతలు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా "ఆత్మీయ స్నేహ మిలన్ సమారోహ" కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, దాతలను ఎంతో ఘనంగా సత్కరించడం జరుగుతుందని సంస్థ ఉపాధ్యక్షురాలు,పబ్లిసిటీ కన్వీనర్,సంచాలకులు అల్కా చౌదరీ,రిధేష్ జాగిర్దార్, మహేందర్ సింగ్ రావత్‌లు తెలిపారు. సంస్థ వికలాంగుల ఆశయ సాధనకు మరింత చొరవ తీసుకుని,వారి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆశిద్దాం....!




# విద్యార్థుల ఫీజులను కాజేస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్తాం

**మొదటిపేజీ తరువాయి...** బడుగు బలహీన వర్గాల బిడ్డలను ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు దూరం చేసే కుట్రలకు తెరలేపిందని ఆయన ఆవేదన చెందారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన స్కాలర్షిప్ లు, ఫీజుల బకాయిలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 20న డిగ్రీ, జూనియర్ కాలేజీల బంద్ కు పిలుపునిస్తున్నామని తెలిపారు. శాంతియుత పంథాలో విద్యార్థులు ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు. అనంతరం సమీపంలోని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలను అందజేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క 20 రోజుల్లో విద్యార్థుల ఫీజు బకాయిలు రూ. 8 వేల కోట్లు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చిన.. బుట్టదాకలైందని ధ్వజమెత్తారు. మంత్రులు , ఎమ్మెల్యేలు కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి, విద్యార్థుల పట్ల నిరంకుశంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. కమిషన్ ల కక్కుర్తికి పాల్పడుతున్న ప్రజా ప్రతినిధుల నుంచి సొమ్ము కక్కిస్తానని హెచ్చరించారు. కెసిఆర్ లాంటి దుర్భేద్య పాలకునకు బుద్ధి చెప్పిన విద్యార్థులు, త్వరలో మీ భరతం కూడా పడతారని వెల్లడించారు. సీఎం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. విద్యార్థులతో కలిసి సెక్రటేరియట్ ముందు బట్టలు ఉతికి తమ ఆగ్రహ నిరసనను వెల్లడిస్తామని హెచ్చరించారు. ఇకనుంచి ఎమ్మెల్యే, మంత్రుల ఇండ్ల ముందే క్యాంపులు వేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు పదివేల కోట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి, ఫీజులకు మొండి చేయి చూపడం దురదృష్టకరమన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరిట గురుకులాలను రద్దు చేస్తే సహించమన్నారు. బలహీన వర్గాల బిడ్డల విదేశీ చదువులకు సంబంధించిన రుణ సహాయం రూ. 20 లక్షలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడం బాధాకరమన్నారు. రైతు బందుకు రూ .9వేల కోట్లు చెల్లించిన ప్రభుత్వం, విద్యార్థుల ఫీజుల బకాయిలను ఎందుకు చెల్లించని ప్రశ్నించారు. విద్యా శాఖకు బీసీని మంత్రిని చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి మంతులను ప్రభుత్వ పాలన నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వేముల రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఆందోళన వ్యక్తం చేశారు. మూసి సుందరీకరణకు నిధులు కేటాయించిన ప్రభుత్వం ,విద్యార్థుల ఫీజులకు పైసా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యను అందని ద్రాక్షగా మార్చే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం మాట్లాడుతూ.. రూ . 8 వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అగ్రకులాలు తమ బిడ్డలను విదేశాలలో చదివిస్తూ, మా బిడ్డలను చదువుకు దూరం చేసే కుట్రలకు తెర లేపారని అన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల చదువులను అగ్రకుల పాలకులు ఓర్వలేకపోతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి, బీసీ నేతలు నందగోపాల్, మోడీ రాందేవ్, కార్తీక్ పటేల్, కృష్ణ గౌడ్, భరత్ గౌడ్ ,అభిరామ్ గౌడ్ ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 18న వికలాంగుల ఫ్రీ మెగా హెల్త్ , సర్జికల్ క్యాంప్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 18న సోమాజిగూడ లోని సంస్కృతి రాజ్ భవన్, కమ్యూనిటీ హాల్ లో వికలాంగుల ఫ్రీ మెగా హెల్త్ ,సర్జికల్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లుగా హైదరాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారక భవన్లో డిసిబుల్ ట్రస్ట్ సీఈవో డాక్టర్ విజయభాస్కర్, భీమ్ రెడ్డి లు మాట్లాడారు. ఈ శిబిరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ,మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ తదితరులు హాజరుకానున్నట్లుగా తెలిపారు. ఈ మెగా శిబిరంలో ఉచిత శస్త్ర చికిత్సలు, జనరల్ హెల్త్ చెకప్, కంటి పరీక్ష, ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ, కాలిపర్స్, వీల్ చైర్స్ ,ఎలక్ట్రిక్ మోటార్ వాహనాలను ఉచితంగా అందజేస్తున్నట్లుగా పేర్కొన్నారు. కనుక ఈ మెగా అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కీర్తన యాదవ్, వికలాంగుల చైర్మన్ నల్లగొండ శ్రీనివాస్, డిసబుల్ రైట్స్ అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ ,శోభ ,నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరీక్షలకూ ప్రాధాన్యం ఇవ్వండి : పి.వి.సింధు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఒలింపిక్ విజేత పి.వి. సింధు ప్రజలు ఆరోగ్య పరీక్షలను కూడా క్రీడల్లో ఫిట్‌నెస్ టెస్టుల్లా సమానంగా పరిగణించాలని సూచించారు. దీర్ఘకాలిక ఆరోగ్యానికి, జీవన విధానానికి నిరోధక వైద్యం తప్పనిసరి అని ఆమె అన్నారు. జివికే డయాగ్నస్టిక్స్ స్పెషాలిటీ క్లినిక్ వార్షికోత్సవ వేడుకల్లో, ' ఫ్రీడమ్ ఆఫ్ గుడ్ హెల్త్ అనే స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో నిర్వహించిన కార్యక్రమంలో సింధు పాల్గొని తన అనుభవాలను పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ "పదకాల కోసం కృషి కష్టం. కానీ ఐస్‌క్రీమ్‌కు నో చెప్పడం అంతకంటే కష్టంగా అనిపిస్తుంది. కానీ అదే నియమం, రికవరీ, నిరోధక ఆరోగ్య పద్ధతులు క్రీడలో నిలకడగా ఉంచుతాయి. గాయాలు, అనారోగ్యాలను ముందుగానే అడ్డుకోవడం వల్లే ఎక్కువ కాలం ఫిట్‌గా ఉండగలుగుతాం" అని చెప్పారు. తన ఆట జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంటూ సింధు "ట్రైనింగ్ ఎంత ముఖ్యమో, రికవరీ, ముందస్తు జాగ్రత్తలు కూడా అంతే ముఖ్యమైనవి. క్రీడల్లో ఫిట్‌నెస్ టెస్టులను గౌరవిస్తాం... మరి జీవితంలో ఆరోగ్య పరీక్షలకు ఎందుకు వెనుకాడాలి? సమయానికి టెస్టులు చేయించుకోవడం వల్ల సమస్యలు తొందరగా బయటపడతాయి" అని వివరించారు. ప్రస్తుత వేగవంతమైన హైదరాబాద్ జీవనశైలిలో రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ తప్పనిసరి అలవాటుగా మలచుకోవాలని ఆమె సూచించారు. "అనారోగ్యం వచ్చిన తర్వాత వైద్యుడిని ఆశ్రయించడం కంటే ముందే పరీక్షలు చేయించుకోవడం మంచిది. మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని చివరిలో పెడతారు. ఇకపై ఊహాగానాలకే కాకుండా 'డాక్టర్ గూగుల్'కీ దూరంగా ఉండి, పద్ధతి ప్రకారం పరీక్షలు చేయించుకోవాలి" అని ఆమె సూచించారు. ఈ సందర్భంలో కేశవ్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఇంట్లో, కార్యాలయాల్లో మహిళలు తమ ఆరోగ్యాన్ని చివరలో పెడతారు. ఫ్రీడమ్ ఆఫ్ గుడ్ హెల్త్ 'అంటే స్వయానికీ సమయం కేటాయించడం, విశ్రాంతి, వ్యాయామం, సరైన ఆహారం, అలాగే నిరోధక వైద్య పరీక్షలను అలవాటుగా చేసుకోవడం. ఇవి లగ్జరీలు కావు, అవసరాలు" అని అన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గల డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎన్.జి.శాస్త్రి తదితర నిపుణులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ముందస్తు వైద్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. జివికే డయాగ్నస్టిక్స్, స్పెషాలిటీ క్లినిక్ ఒకే ఏడాదిలో రోగుల అవసరాలకు సమగ్ర పరిష్కారంగా ఎదిగింది. 17 విభాగాలలో ఔట్‌పేషెంట్ కన్సల్టేషన్స్, డయాగ్నస్టిక్స్, డే కేర్ సర్జరీలు, నిరోధక ఆరోగ్య సేవలను అందిస్తోంది. కార్యక్రమాన్ని ముగిస్తూ సింధు "అథ్లెట్లకే కాదు, ప్రతి ఒక్కరికి ఆరోగ్య సిద్ధత అవసరం. శరీరాన్ని ముందే సంరక్షించుకుంటే అది జీవితంలోని ప్రతి రంగంలో మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది" అని అన్నారు.

## ఈసీఈలో డాక్టర్ ఎడ్ల అరుణ్ జ్యోతికి పీహెచ్ డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం పరిశోధక విద్యార్థిని ఎడ్ల అరుణ్ జ్యోతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కమ్యూనికేషన్ అప్లికేషన్ల కోసం డిజిటల్ ఫిల్టర్ల ఎఫ్పిజిఏ ఇంటిగ్రేషన్ కోసం డిజైన్ విధానాలు' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ పీ.వి.వై. జయశ్రీ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ అరుణ్ జ్యోతి పరిశోధన 100 కే ఎచ్ జే నుంచి 300 కే ఎచ్ జే వరకు ఫ్రీక్వెన్సీ పరిధిలో ఆపరేషన్ కోసం ఆప్టిమైజ్ చేయబడిన ఎఫ్ఐఆర్, ఐఐఆర్, సరిపోలిన ఫిల్టర్లను రూపొందించడానికి వినూత్న పద్ధతుల ను అందిస్తుందని తెలిపారు. హార్డ్ వేర్ సంక్లిష్టత ను తగ్గించేటప్పుడు పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా ఈ డిజైన్లు సమర్థవంతమైన ఎఫ్ పీజీఏ ఆధారిత ఇంటిగ్రేషన్ ను ప్రారంభిస్తాయని, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ అరుణ్ జ్యోతిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ అరుణ్ జ్యోతి అద్భుతమైన విజయం విద్యా నైపుణ్యం, ఆవిష్కరణ, తదుపరి తరం పరిశోధకులు, ఆలోచనాపరులను పెంపొందించడం పట్ల గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.



కూకట్ పల్లి కొమ్మనగడ్డ బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు డి. రాజ్ కుమార్ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో రాందేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని.. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తగిన వైద్యం చేయాలని సూచించారు.. వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వ ర్యంలో శనివారం పేద విద్యార్థులకు రూ 15 వేలు ఖరీదు చేసే పుస్తకాలు, నోట్ బుక్స్ ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణి చేశారు.సికింద్రాబాద్, వారసిగూడ లోని నేతాజీ రెయిన్ బో కమ్యూనిటీ కేర్, లెర్నింగ్ సెంటర్, ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో ఉన్న స్కూల్లో చదువుకుంటున్న 50 మంది విద్యార్థులకు 140 వైట్ లాంగ్ నోట్ బుక్స్, 100 ఫోర్ రూల్, చెక్ రూల్, బ్రాడ్ రూల్, డబల్ రూల్ లాంగ్ బుక్స్, 40 పెన్నులు, 40 ఫెవికాల్, 40 క్రియాన్స్, 10 జామెంట్రీ బాక్సులు, 200 పెన్స్, 20 స్కేల్స్, రబ్బర్లు కామేశ్వరరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ, పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా తమ సేవా సంస్థ పని చేస్తుందన్నారు. ఈ సేవా కార్యక్రమాలకు తన సొంత డబ్బులు వెచ్చించడంతో పాటు గా, పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేస్తుంటారని ఆయన తెలిపారు.తాము నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలకు దాత లు తమ విలువైన సూచనలు, ఆశీర్వాదాలు, ప్రోత్సాహం అందించాలని కోరారు. దాతలు ఇచ్చే ఆర్థిక సహాయం ద్వారా పేదలకు వైద్యం, బట్టలు, మందులు, పుస్తకాలు, కిరా ణా సామాగ్రి కోసం ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఝాన్సీ, రాము, జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్‌కుమార్ యాదవ్ మాకు అండగా ఉంటారు

### – అవకాశం ఇవ్వండి : హేమావతినగర్ ప్రజల విజ్ఞప్తి

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఎన్నికల్లో అంజన్ కుమార్ యాదవ్‌కు అవకాశం ఇస్తే మాకు అండగా ఉంటు మా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని పూర్తి నమ్మకం ఉంది ఎమ్మెల్యే సీటు అంజన్ కుమార్ యాదవ్‌కు కేటాయించాలని పార్టీ పెద్దలకు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. హేమావతినగర్‌లో ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్ ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో అంజన్ కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై హారా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలతో ఉంటు వారి సమస్యలపై దృష్టి సారించే పీజేఆర్ లాంటి నాయకులు నేడు అవసరం ఎంపిగా ప్రతీ బస్తీలో ఉన్న కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు నాకు సపరిచితులు హైకమాండ్ సీటు ఎవ్వరికి ఇచ్చినా మనమందరం కలిసి గెలుపుకు కృషి చేయాల్సిన అవసరముందని అక్కడ ఉన్న వారికి సూచించారు. మీరు రావాలని స్థానికులు అంజన్‌కుమార్‌కు విజ్ఞప్తి చేస్తు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మోసిన్ ఖురేషి , నేతలు రమేష్ నాయక్, సురేష్ గౌడ్, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.





చిన్నారుల సంబరం...!!

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు భవ్యంగా జరిగాయి. బీజెవైఎం నాయకుడు ప్రమోద్ కుమార్ ముదిరాజ్ ఇంటివద్ద ప్రత్యే కంగా జన్మాష్టమి వేడుకలు నిర్వహించబడ్డాయి చిన్నారులు రాధాకృషుడి వేషధారణ లతో అలరించాయి."శ్రీయాన్ యోగిత చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్



శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శ్రీకృష్ణ వేషధారిణి లో చిన్నారి సందడి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# కాలనీ, బస్తీలలో సమస్యలు పరిష్కరిస్తా : పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవోదయ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా నవోదయ కాలనీ ప్రధాన రహదారిని పునరుద్ధరించాలని, కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ త్వరలోనే నవోదయ కాలనీ లో పర్యటిస్తానని, నవోదయ కాలనీ లో గల ప్రధాన రహదారి ని పునరుద్ధరిస్తామని అన్నారు. కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను, త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలనే అవసరమున్న చోట రోడ్లను యుజీడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. పనులను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలియచేసారు.

అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ కాలనీ వాసులు రాజిరెడ్డి, శర్మ, సిద్దార్థ, గణేష్, మదన్, లక్ష్మణ్, భార్గవ్, శివ శంకర్, వాసుదేవరావు, శ్రీనివాస్, సురేష్, రాజేంద్ర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేవ్ యార్డ్ స్థలం కేటాయింపుకు కృషి చేయండి

**–బాబా ఫసియుద్దీన్‌కు వినతి పత్రం అందజేత**

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ప్రభుత్వంతో చర్చించి బోరబండలో ముస్లీం గ్రేవ్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన స్థలం కేటాయింపుకు తమ వంతు కృషి చేయాలని జూబ్లీహిల్స్ ముస్లీం గ్రేవ్ యార్డ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సైట్ 2లో గల పార్టీ కార్యాలయంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు శనివారం బాబా ను కలిసి గ్రేవ్ యార్డ్ లేక పోవడంతో అంతిమ సంస్కారాలు నిర్వహించుకోవాలంటే ముస్లీం కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి, చుట్టు ప్రక్కల ఉన్న గ్రేవ్ యార్డుకు వెళ్లాలంటే స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. బోరబండలో నివసిస్తున్న ముస్లీం కుటుంబాలు ఎదుర్కుంటున్న ఈ సమస్యకు పరిష్కారం చూపాలంటే వెంటనే స్థలం కేటాయింపు ఒక్కటే మార్గమని ఆవేదన వ్యక్తం చేస్తు వినతి పత్రం



అంజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు షేక్ ఖాదీర్, సభ్యులు సయ్యద్ సిరాజ్, ఖాదర్ అలీ, మోసిన్, షేక్ సలీం, రజాక్, మహమ్మద్ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎంసిఏలో మాజీ ప్రధాని వాజ్పేయికి నివాళులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతిని హిమాయత్ నగర్ వైఎంసిఏ చౌరస్తాలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివిజన్ అధ్యక్షురాలు మాధవి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. బిజెపి నేతలు, ఇతర పార్టీ నాయకులకు వాజ్పేయి జీవితం మార్గదర్శకం కావాలని అన్నారు. దేశ ప్రధానిగా కార్గిల్ విజయాన్ని అందించిన గొప్ప నాయకుడు అన్నారు. విలువలకు కట్టుబడి అధికారాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తిగా కీర్తించారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, విలువలకు కట్టుబడి ఉంటామని అన్నారు. బిజెపి పార్టీ సమగ్రత కోసం తామంతా త్యాగాల బాటలో నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అభిషేక్ యాదవ్, కేశ బోయిన శ్రీధర్, పందిళ్ళ ప్రసాద్, వేణుగోపాల్ యాదవ్ ,నందు, సుధాకర్, మనీలా శాంతి, కవిత, గోపి ,అర్జున్, ఆంటోనీ పిల్లే, ప్రవీణ్ , పాల్గొన్నారు.

## అబిడ్స్‌లోని ఇస్కాన్ దేవాలయంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి అభిషేకం చేసిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకుని శనివారం అబిడ్స్‌లోని ఇస్కాన్ దేవాలయంను గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ సందర్శించి, ఆలయంలో ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి అభిషేకం,అనంతరం ఆయన ప్రత్యేకంగా శ్రీరాధ కృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ దేవాలయం నిర్వాహకులు ప్రత్యేకంగా ఏమ్మెల్యే రాజాసింగ్‌ను ఘనంగా సత్కరించి,ప్రసాదాన్ని అందజేశారు.

# ఘనంగా కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి ఉత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాలానగర్ చౌరస్తాలో కృష్ణ స్వామి ముదిరాజ్ 132 వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ విచ్చేసి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి స్వర్గీయ కృష్ణస్వామి విగ్రహానికి నివాళులు అర్పించారు. పిట్ల నగేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులైన కాసాని వీరేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ముఖ్య నాయకులు అందే బాబయ్య, చప్పరి శంకర్, కాసాని సుధాకర్, ఆగం పాండు, నందిగామ సత్యనారాయణ, ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## నాలుగో ఫేస్‌లో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఆకర్షణగా నిలిచిన కృష్ణుడు గెటప్.. షఫిక్ రెహ్మాన్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు గోపిక వేషధారణలో చిన్నారులు అలరించారు. గీతాంజలి మోడల్ హై స్కూల్ లో చదివే విద్యార్థులు , కృష్ణుడు వేషధారణలో దూదేకుల షఫీక్ రెహమాన్ ఎతగానో ఆకర్షణగా నిలిచాడు.. అదేవిధంగా గోపికలుగా వేషధారణలో చోటి, మెహ్రూక్ ఉన్నిసా బేగం, హరిని సాయి, భవ్య, ఎంతగానో అలరించారు. వారు వేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మూషిరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్వీ మిద్దె సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోటి పరీక్షలకు ప్రీపెర్ అవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు అరటి పండ్లు, రఫ్ నోట్ బుక్స్ పంపిణీ చేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గాంధీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ముడారపు రాకేష్ కూమర్, జనరల్ సెక్రటరీ పోతుల శ్రీకాంత్, మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణాష్టవిం వురన్కరించుకుని శ్రీకృష్ణ వేషధారిని లో చిన్నారి నైషా, గోపికులుగా వర్షిణి, గీత అలంకరించుకొని భక్తిని చాటుకున్నారు. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్




యూసుఫ్ గూడ డివిజన్ శ్రీ కృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణ వేషధారిలో అలరించిన చిన్నారులు యశ్విన్ రెడ్డి, ధ్రువన్ రెడ్డి జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్



# ఘనంగా నగర తొలి మేయర్ కృష్ణస్వామి జయంతి

## కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయం : మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నేతలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నగర తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నేతలు పలువురు కొనియాడారు. శనివారం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముదిరాజు సంఘం భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నేతలు వీ కే మహేష్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శోభన్ బాబు ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, ఏ.రమేష్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, శివ ముదిరా జ్ తదితరులు హజరై కృష్ణస్వామి ముదిరా జ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ.. కృష్ణస్వామి ముదిరాజ్ జన్మతహా గొప్ప నాయకత్వ లక్ష ణాలు మూర్తీభవించిన మహనీయుడన్నారు. 1917లో హైదరాబాద్ నగర ప్రజలు విషజ్వ రాల బారిన పడినప్పుడు ఆయన నగర వాసులకి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశా రు. నగర తొలి మేయర్ గా హైదరాబాదు రూపు రేఖలను మార్చడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. నిజాం నిరంకుశ పాలనలోనే బీసీల సంక్షేమానికి, చైతన్యానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని, ఆయ న ఆశయాల సాధనకు మనమందరం అంకితమై ముందడుగు వేద్దామన్నారు.

# హైదర్ నగర్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దా కార్పోరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ కిందికుంట చెరువు వద్దకు భారీ వర్షాలకు రోడ్డు మీద కొట్టుకొచ్చిన మట్టిని డిసాస్టర్ మేనేజ్మెంట్ సంస్థ, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి దగ్గర ఉండి పనులను స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు మీద కొట్టుకొచ్చిన మట్టిని డిసాస్టర్ మేనేజ్మెంట్ సంస్థ (హైడ్రా) జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి మెషినరీ తెప్పించి దగ్గరవుండి పనులను పరిశీలించటం జరిగిందన్నారు. అదేవిధంగా పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా



జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డిసాస్టర్ మేనేజ్మెంట్ సంస్థ (హైట్కడ్) సూపర్వైజర్ గురు, పృథ్వీరాజ్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం కాప్ర మండల అధ్యక్షులుగా పెద్ది మురళీకృష్ణ

## ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయ రంగాల్లో రాణించాలిః వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లి శ్రీనివాస్‌గుప్తా






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయ రంగాల్లో రాణించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు (వర్కింగ్ ప్రెసిడెంట్) బల్లి శ్రీనివాస్‌గుప్తా అన్నారు. శనివారం ఆర్యవైశ్యం సంఘం కాప్ర మండల అధ్యక్షుడిగా అంబేద్కర్‌నగర్‌కు చెందిన పెద్ది మురళి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లి శ్రీనివాస్‌గుప్తా,జిల్లా మాజీ అధ్యక్షులు నాగరాజుగుప్తా, సంఘం బాలాజీనగర్ అధ్యక్షులు చిరంజి రవింద ర్‌గుప్తా సమక్షంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకుని నియామకపత్రాలను అందజేశారు. అనంతరం నూతన అధ్యక్షులు పెద్ది మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌లను సంఘం ప్రతినిధులు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్యవైశ్యులు సమిష్టిగా ఏర్పడి అన్ని రంగాల్లో అభివృద్ది చెందాలన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆశయాలను, లక్ష్యాలను, సంక్షేమ, అభివృద్ది కార్యక్రమాలకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి బల్లి శ్రీధర్, కాప్ర మండల మాజీ అధ్యక్షులు రేణుకుంట బాల మహేష్, నంగునూరి అశోక్‌కుమార్, దిడిగం గౌరిశంకర్, రేపల్లి శ్రీనివాస్, తిరుమలేశ్, బల్లి చంద్రమౌళి, మహంకాళి రవి, గట్టు చంద్రశేఖర్, పూర్ణచందర్, ఆంజనేయులు, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం వేడుకలను ప్రారంభించారు. చిన్నారుల శ్రీకృష్ణ వేషధా రణలో కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు నాగరాజ్ ,తిరుపతి ,మధు ,సత్యం, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలతో ముస్తాబై ఆనందంగా గడిపారు. ఉట్టి కొట్టి చిన్నారులు సంబరపడ్డారు. మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణుడికి పూజలు చేశారు



# కలినరీ ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యం...

## సౌత్ ఇండియా కలినరీ అసోసియేషన్ ప్రధాన లక్ష్మణ్ సీకా ఉపాధ్యక్షులు సుధాకర్




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : కలినరీ ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యంగా సౌత్ ఇండియా కలినరీ అసోసియేషన్ ప్రధాన లక్ష్మణ్ సీకా ఉపాధ్యక్షులు సుధాకర్ ఎన్ రావు అన్నారు. హైదరాబాద్ కు కలినరీ లో ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని అందుకు తగ్గట్టుగానే నేటి యువ తరాన్ని తయారు చేయాలన్నదే తమ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈనెల 19 నుంచి 21 వరకు చెన్నైలో అంతర్జాతీయ కలినరీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడ లోని ద పార్క్ హొటల్ లో పెద్ద ఎత్తున వర్క్ షాప్ ను నిర్వహించారు. ఇందులో నగరంలోని ఆయా కళాశాలలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు, వివిధ హొటల్స్ లో కళాశాలలో పనిచేస్తున్న చెఫ్ లు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ కు ప్రపంచ స్థాయిలో జరిగిన కలినరీ పోటీలో గోల్డ్ మెడల్స్ అందించిన ముగ్గురు ప్రధాన చీఫ్ చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ పోటీ ఏ విధంగా ఉంటుంది అందులో ఏ ఏ అంశాలు ఉపయోగపడతాయి అనేదానిపై..... వివిధ రకాలైన వంటకాలు, కేక్స్, ఇలా దాదాపు 24 రకాలైన వంటకాలను తయారుచేసి విద్యార్థులకు పాకశాస్త్ర నిపుణులకు నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సికా కు సంబంధించిన ప్రధాన ప్రతినిధులు చెఫ్ మాస్టర్స్.... యాదగిరి సీతారాం ప్రసాద్ సంజయ్ కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు చెన్నైలో జరిగే అంతర్జాతీయ కలినరీ పోటీలలో ప్రపంచవ్యాప్తంగా 3 వేల మంది పాకశాస్త్ర నిపుణులు పోటీపడుతున్నట్టు నిర్వాహకులు వివరించారు.



వేడుక..!! చిక్కడపల్లి శ్రీ క్రి ష్ణ మందిరం లో వేడుకల్లో రిటైర్డ్ ఐ ఏ స్ కేవీ రమణాచారి పాల్గొన్నారు.టీ. గౌరీ శంకర్ వేడుకలను నిర్వహిస్తున్నారు. : ముషీరాబాద్ మేజర్ న్యూస్



శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తపర్వశంతో వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్నారులను శ్రీకృష్ణుడి వేషధారణలో అలంకరించి తల్లిదండ్రులు మురిసి పోతుంటారు. అందులో భాగంగా హనీష్ రెడ్డి, నిహారెడ్డిలు శ్రీకృష్ణుడి వేషధారనలో అందంగా ముస్తాబై చూపర్లను విశేషంగా ఆకట్టు కున్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

శ్రీకృష్ణ వేషధారిణిలో నెల రోజుల చిన్నారి కృష్ణుడు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్







శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాధ వేషధారిలో కోట్యాడ ముక్తేశ్వరి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# పెద్ద పెద్ద కాలేజీలలో బీటెక్, డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తానంటూ ఘరానా మోసం



కొంపల్లి మేజర్ న్యూస్ : పెద్ద పెద్ద కాలేజీలలో బీటెక్, డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తి ఘరానా మోసం చేసిన సంఘటన గత నెల 23-07-2025న బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీ నందు ఐర ఎడ్యుకేషన్ సర్వీస్ పేరుతో రాజు అనే వ్యక్తి ఆఫీస్ ఓపెన్ చేసి, విద్యార్థుల డాటా కనెక్ట్ చేసి ఒక్కొక్కరి దగ్గర 50 వేల నుండి రెండు లక్షల వరకు సుమారు 150 మంది తల్లిదండ్రుల వద్ద బీటెక్ డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి సుమారు రెండు కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి పరారయ్యాడు. దీనిపైన గత నెల 23-07-2025 బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో బాధితులు పిర్యాదు చేశారు. కాగా
4-8-2025 నాడు రెండోసారి బాచుపల్లి పోలీసులకు

### ఫిర్యాదు చేసిన స్పందించని పోలీసులు

పిర్యాదు ఇచ్చి ఒత్తిడి చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నెల కావొస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని మోసపోయిన బాధితులలో ఒకరైన బౌరంపేట్ వాసి సామల మహేందర్ రెడ్డి శనివారం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డిని కలిసి వివరాలు తెలియజేశారు. వెంటనే స్పందించిన కృష్ణారెడ్డి బాధితులతో కలిసి బాచుపల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి పోలీస్ అధికారులను కలిసారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిర్యాదు చేసి సుమారు నెల కావొస్తున్న ఇంతవరకు నిందితున్ని ఎందుకు అరెస్ట్ చేసి, రిమాండ్ చేయలేదని ప్రశ్నించారు. బాధితులే నిందితుడు ఎక్కడ ఉంటాడు లొకేషన్ అడ్రస్ ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల వివరాలు అన్ని పోలీసులకు సమర్పించిన, ఇంతవరకు పోలీస్ వారు నిందితున్ని పట్టుకోలేకపోయారని అన్నారు. నష్టపోయిన వారు వివిధ జిల్లాల వారీగా వికారాబాద్, మెదక్, నర్సాపూర్, జోగిపేట్, హత్నూర జహీరాబాద్, గ్రామీణ ప్రాంతాల సామాన్య రైతులు కష్టపడి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని కార్పొరేట్ విద్యలో అధిక ఫీజులు చెల్లించలేక ఇలాంటి మోసగాళ్లు వారిని నమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోసపోయిన బాధితులు సామల మహేందర్రెడ్డి, వీరారెడ్డి, రాందాస్, ప్రభాకర్, జయపాల్, భరత్ గౌడ్, అనంతరెడ్డిలు మరో 150 మంది ఉన్నారు.

# అనాథ ఆశ్రమానికి చేయూత



కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మూడే రవి నాయక్ శనివారం శ్రీ ఆదర్శ చిల్డ్రన్ ఆశ్రమంలో తన పుట్టినరోజు వేడుకలు పిల్లల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తూ రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడం గొప్ప అవకాశంగా భావించాలని రవి నాయక్ తెలియజేశారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్



కొండాపూర్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మూల అనిల్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మూలా అనిల్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారికి, రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారికి ప్రత్యేకంగ కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ లో పార్టీ అభివృద్ధి కోసం సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# 25,000 మంది సభ్యులను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

### తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగ్రసేన్ జయంతి నాటికి కనీసం 25,000 మంది సభ్యులను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కోరారు. శనివారం అగర్వాల్ సమాజ్ తెలంగాణ రెండవ ఈజీఎం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. మహారాజా అగ్రసేన్‌జీ పూజతో సమావేశం ప్రారంభించారు. సహ కార్యదర్శి సీమా జైన్ సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈజీఎం ముఖ్యమైన ఎజెండాలో భాగంగా రాబోయే రెండేళ్లపాటు సభ్యత్వ రుసుమును రూ.350 నుండి రూ.21కి తగ్గించే ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాత, ఓటు హక్కు పరిధిని విస్తరిస్తూ, కేంద్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత అధ్యక్షులు , శాఖల ప్రస్తుత అధ్యక్షులకు ఓటు హక్కు కల్పించే ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించారు. జూలై 31న లేదా అంతకు ముందుగా కొత్త ఆఫీస్ బేరర్లతో మొదటి కేంద్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించాలన్న ప్రతిపాదనకు కూడా ఆమోదం తెలిపారు. ప్రివిలేజ్ కార్డ్ సంస్థల ఉద్యోగులకు కూడా ఇవ్వాలని నిర్ణయించారు.
అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా 2 లక్షల మంది సభ్యులను చేర్చే ప్రణాళిక గురించి




సమాచారం అందించారు. ఉపాధ్యక్షుడు, అగ్రసేన్ జయంతి కన్వీనర్ రూపేష్ అగర్వాల్ కార్యక్రమ సన్నాహాల గురించి సభకు తెలిపారు. ఆమోదించిన తీర్మానాల పట్ల సలహాదారులు చంద్రకాంత్ దకాలియా, హరీష్ అగర్వాల్, అధ్యక్షుడు అనిరుధ్ గుప్తాను, ఇతర ఆఫీస్ బేరర్లను అభినందించారు. తమ శాఖల నుండి పూర్తిస్థాయిలో ఆఫీస్ బేరర్లు హాజరైనందుకు బహదూర్‌పురా శాఖ, మానసరోవర్ శాఖ, అలాగే హాజరైన మహిళా శక్తిని కూడా సత్కరించారు. సహ కార్యదర్శి సీమా జైన్ వందన సమర్పణతో సభ ముగించారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్‌కు చెందిన వివిధ శాఖల కేంద్ర కమిటీ సభ్యులు, శాఖల ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ అంబేద్కర్ సర్కిల్‌లో మహనీయుల విగ్రహావిష్కరణ



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నం.3 అంబేద్కర్ సర్కిల్ వద్ద తెలంగాణ రాష్ట్ర %ూజ/ూ% కమిషన్ చైర్మన్ గౌ. బక్కి వెంకటయ్య గారు ఈరోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ ఉపాధ్యక్షులు జిల్లా శంకర్, మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామ్ చందర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, %ఎమ్మీ% రాష్ట్ర అధ్యక్షులు బరిగేలా వెంకట స్వామి, %+ఎవీజ% తాలూకా అనిల్, అల్ ఇండియా పాన్ అసోసియేషన్ అధ్యక్షులు సెలవుద్దీన్, %దీూ% నేతలు, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, "మహనీయుల విగ్రహాలు సర్కిల్ వద్ద ఉండటం గర్వకారణం. ఇక్కడ అందమైన సర్కిల్‌గా అభివృద్ధి చేస్తాం. %+ఎవీజ% మరియు పోలీస్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటారు" అన్నారు. అలాగే విగ్రహాల సమితి అధ్యక్షులు దొరపల్లి రమేష్, చైర్మన్ దొరపల్లి సురేష్, పాలడుగు శ్రీనివాస్ తదితర సభ్యులను అభినందించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ : కాసాని వీరేష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బహుముఖ ప్రజ్ఞాశాలి,రాజధానికి మాస్టర్‌ప్లాన్ రూపొందించి, అమలు పరచడానికి కృషి చేసిన పరిపాలనాదక్షుడు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్ నగర పాలక సంస్థ తొలి మేయర్‌గానూ పని చేశారని కాసాని వీరేష్ అన్నారు. పిస్టోరియల్ ఆఫ్ హైదరాబాద్ గ్రంథ రచయిత ముదిరాజ్ కుల బాంధవుడు, స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు శనివారం హైదరాబాద్ నగరంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వర్ధంతి ఉత్సవాలను నిర్వహించాలన్నారు. బిసిడిలో ఉన్నటువంటి ముదిరాజు కులస్తులను ఏలోకి మార్చాలని ముదిరాజ్ జాతి తరుపున ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివి జన్ పరిధిలోని ఎంజే కాలనీలో శనివారం నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలో స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథి గా పాల్గొని, కాలనీవాసులు అందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపా రు. కాలనీ వాసుల అందరితో కలిసి ఆమె శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఆ కాలనీ సభ్య లు ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించి న శ్రీకృష్ణ శోభాయాత్రలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలో వచ్చి, నృత్యాలు చేసి అందరి ని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు . శ్రీ కృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండువ గా నిర్వహించిన కాలనీవాసులకు ఆమె కృత జ్ఞతలు తెలిపారు. శ్రీకృష్ణ పరమాత్ముని నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంద న్నారు.స్వయంగా శ్రీకృష్ణుడు బోధించిన భగ వద్గీత, ఎన్నో జీవిత సత్యాలను చెప్పిందన్నా రు. మనిషి పుట్టుక నుంచి కడ వరకు అద్భు త ఆచరణ నియమాలను నేర్పి, మహోత్తర మార్పులను తీసుకు వస్తుందన్నారు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని శనివారం టీపీసీసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించుకున్నారు. పార్టీ శ్రేణులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి పిఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ నోముల జెబిఎస్ బస్టాండ్‌లో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో :

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏ.ఎస్ రాజు నగర్ కాలనీలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కమిటీ హాల్ గ్రౌండ్ లో ఇష్టాలైఫ్ సురేష్ గోమాత ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలతో ముస్తాబై ఆనందంగా గడిపారు. ఉట్టి కొట్టి చిన్నారులు సంబరపడ్డారు ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పిల్లలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24న వరంగల్‌లో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగ సభ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మావోయిస్టు పార్టీపై నిరంకుశంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తీరును నిరసిస్తూ ఈనెల 24న వరంగల్ లో జరిగే సభను జయప్రదం చేయాలంటూ సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రైతు కూలీ సంఘం కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇతర నేతలతో కలిసి మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, వారితో బేసరుతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్లతో ఆదివాసి, గిరిజన ప్రజలను తీవ్రభయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఆదివాసీల ఖనిజ సంపదను దోచి పెట్టేందుకే, మావోయిస్టులను చంపే కుట్రలు చేస్తున్నారని అన్నారు. తమ న్యాయమైన ప్రజాస్వామిక డిమాండును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని తెలిపారు. రాబోయే మార్చి 26 నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మిలటరీ, పోలీస్ క్యాంపులను వెంటనే ఎత్తివేసి శాంతియుత వాతావరణాన్ని గిరిజనగూడాల్లో నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సభకు చెందిన వాల్ పోస్టర్ ను నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్ షావలి, రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, విముక్తి జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ ,పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్, దుర్గం సైదులు, దేవరాజు, లింగంపల్లి సత్య వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కిం సంప్రదాయ షోయగం.. సాంస్కృతిక వారసత్వం

## కంట్రీ క్లబ్ విఐపి గోల్డ్ మెంబర్‌షిప్ కార్డ్ ఆవిష్కరణలో ఆకట్టుకున్న ఫ్యాషన్ షో




సోమాజిగూడ/మేజర్ న్యూస్: కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ %డ% హాలిడేస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. రాజీవ్ రెడ్డి హైదరాబాద్ బేగంపేటలోని కంట్రీ క్లబ్ లో 'విఐపి గోల్డ్ మెంబర్‌షిప్ కార్డ్'ను ఆవిష్కరించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ 79వ ఉత్సవాలను పురస్కరించుకుని, ఇదే సందర్భంగా, కంట్రీ క్లబ్ తమ కార్యకలాపాలను తొలిసారి సిక్కింలోని గంగ్టక్ నగరానికి విస్తరించినట్లు ప్రకటించింది. లాంచ్ సందర్భంగా, సిక్కింలోని సంప్రదాయ సాంస్కృతిక వారసత్వం నుండి స్ఫూర్తి పొందిన ఫ్యాషన్ షో నిర్వహించబడింది. సంప్రదాయ సిక్కింస్ వేషధారణలో మోడల్స్ ర్యాంప్‌పై మెరిశారు. సంగీతం మరియు నృత్యాలతో పాటు వారు ప్రదర్శించిన ప్రదర్శన సిక్కింలోని ప్రత్యేకతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా కంట్రీక్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రీమియం హాలిడే అనుభవాలను టూరిస్ట్ ప్రియులకు అందించేందికు , విస్తృత దేశవ్యాప్త సేవలతో పాటు, స్థానిక సాంస్కృతిక విలువలను గౌరవిస్తూ సమకాలీన వినోదానికి నూతన రూపు ఇస్తోందని తెలిపారు.. 5 లక్షలకు పైగా సభ్యులతో, సి. సి , హెచ్ . హెచ్ .ఎల్ 2029 నాటికి 1 మిలియన్‌కు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందని, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా గుర్తింపు పొందిన కంట్రీ క్లబ్ క్లబ్‌బింగ్, ఫిట్‌నెస, ఎంటర్ టైన్ మెంట్లో అత్యుత్తమ సేవలను అందిస్తుందన్నారు. కర్ణాటకలోని బందీపూర్‌లోని కంట్రీ క్లబ్ వైల్డ్‌లైఫ్ రిసార్ట్, కేరళలోని కోవలం బీచ్ రిసార్ట్ మరియు హైదరాబాద్‌లోని హెూటల్ అమృత కాజిల్‌తో సహా ప్రసిద్ధ ఆస్తులు దేశీయ, అంతర్జాతీయ పర్యాటక వృద్ధికి పెద్ద దోహదపడే అంశాలుగా వివరించారు. ఇక కంట్రీ క్లబ్ దేశ వ్యాప్తంగా తమ క్లబ్‌లలో పికిల్‌బాల్ కోర్టులను ప్రవేశపెడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ క్రీడ కంట్రీ క్లబ్‌లో అందుబాటులో కి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

# వసతి గృహాలలో ఆరోగ్యం, పరిశుభ్రతే లక్ష్యం

## - తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి షఫియుల్లా

## - ఆరోగ్య పర్యవేక్షణ కమాండ్ సెంటర్ ప్రారంభం







హైదరాబాద్, మేజర్ న్యూస్: వసతి గృహాలలో సమగ్ర ఆరోగ్యం, పరిశుభ్రతే తమ లక్ష్యమని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి షఫియుల్లా తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు సమగ్ర ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయంగా హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఆరోగ్య పర్యవేక్షణ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను షఫియుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్యం, పరిశుభ్రత సమస్యలను పూర్తిగా తొలగించడం తమ లక్ష్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం, ఆహార భద్రత, అత్యవసర వైద్యం అన్నింటికీ సమ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించనున్నామని తెలిపారు. 205 పాఠశాలలు, నిర్వాహకులు, వైద్యులు, కౌన్సిలర్లు అందరికీ నిరంతర అనుసంధానం కలిగిన ఆరోగ్య పర్యవేక్షణ మొబైల్ యాప్ కూడా ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ యాప్ ద్వారా అన్ని విద్యా సంస్థలు, విద్యార్థుల ఆరోగ్య స్థితిపై సమాచారం ప్రధాన కార్యాలయానికి చేరుతుందన్నారు. అర్హత కలిగిన ఆహార నిపుణులు అన్ని పాఠశాలల్లో పర్యవేక్షణ నిర్వహిస్తారని పేర్కొన్నారు. వంటశాల సిబ్బంది, వార్డెన్లకు ఆహార భద్రతా పద్ధతులపై శిక్షణ ఇస్తారన్నారు. వాళ్ల సామర్థ్యాన్ని పెంచేందుకు మార్గదర్శకత్వం వహించి ప్రగతిని సమీక్షిస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం వైద్యులు, పారా మెడికల్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం, ప్రత్యేక అంబులెన్స్‌ను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో సిద్ధంగా ఉంచుతామని పేర్కొన్నారు. సమగ్ర ఆరోగ్య కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఉంటుంది. 24 గంటల ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ, మానసిక ఆరోగ్యం, ఆహార భద్రత, పరిశుభ్రత, అత్యవసర పరిస్థితులలో స్పందించే ప్రత్యేక బృందాలు ఉంటాయి. ఇందులో అర్హత కలిగిన ఎంబీబీఎస్ వైద్యులు, శిక్షణ పొందిన టెలి కౌన్సిలర్లు, నర్సులు, ఆహార పరిశుభ్రత నిపుణులు, క్లినికల్ సైకాలజిస్టులు, పారా మెడికల్ సిబ్బంది, ఫార్మసీ, 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సౌకర్యం కూడా కలదు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్హెచ్ఎఫ్)కు ప్రజారోగ్య వ్యవస్థలలో విశేష అనుభవం ఉంది. ఈ కమాండ్ సెంటర్ కార్యకలాపాలు నిర్వహించడానికి భాగస్వామిగా ఎంపికైంది. డాక్టర్ ఎం లావణ్య సీనియర్ క్లినికల్ సైకాలజిస్ట్, మానసిక ఆరోగ్య విభాగానికి నాయకత్వం వహించనున్నారు. అన్ని పాఠశాలలలో స్వచ్ఛంద కౌన్సిలర్ల శిక్షణ, సహాయాన్ని సమన్వయం చేయనున్నారు. డాక్టర్ బీ చిత్ర ప్రజారోగ్య నిపుణురాలు, ఈమె విద్యా సంస్థలలో ఆరోగ్యం, పరిశుభ్రతపై ఉత్తమ పద్ధతులు, ప్రమాణాలు పాటించడానికి మార్గదర్శకత్వం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫహీం ఖురేషీ, ముజ్తబా హసన్ అస్కారీ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సాహితీ వేత్త తంగిరాల పద్మశ్రీ ఇనాక్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తంగిరాల చక్రవర్తి గొప్ప సాహితీ వేత్త అని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. తంగిరాల చక్రవర్తి ( 62) ఆకస్మిక మరణం సాహితీ లోకానికి తీరని లోటు అన్నారు. అంజిరెడ్డి నగర్ కాలనీ లో జరిగిన తంగిరాల అంత్యక్రియలకు ఇనాక్ హాజరై ఘన నివాళు ళ్లు అర్పించారు. సత్య భాస్కర్ రఘు వీర్ ప్రతాప్ కోయి చంద్ర మోహన్ తదితరులు నివాళ్ళులు అర్పించారు.

# అభ్యుదయ కవి తంగిరాల చక్రవర్తి ఇక లేరు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్:ప్రముఖ కవి, విమర్శకులు, జర్నలిస్ట్, నవ తెలంగాణ పబ్లిక్ సింగ్ హౌస్ లో అసిస్టెంట్ ఎడిటర్గా వ్యవహరించి , గత సంవత్సరం రిటైర్మెంట్ అయిన తంగిరాల చక్రవర్తి శనివారం ఉదయం హార్ట్ ఎటాక్ తో మరణించారు.

. తెలంగాణ సాహితికి, కమ్యూనిస్టు పార్టీకి వారు అందించిన సేవలు మరువలేనివి. వారు అనేక పత్రికలలో వ్యాసాలు, పుస్తక సమీక్షలు రాస్తూనే ఉన్నారు. ఇటీవలనే మన తెలంగాణ దర్శిని పేరుతో తెలంగాణ గురించి సమగ్ర గ్రంధాన్ని వెలువరించారుస్వీయ రచనలు సంపాదకత్వం వహించిన రచనలు 90 పుస్తకాల వరకు ఉంటాయి. నివాళ్లు అర్పించిన ప్రముఖులు : ప్రజాశక్తి నవ తెలంగాణ పూర్వ సంపాదకులు తెలకపల్లిరవి వీరయ్య గజవెల్లి దశరద రామయ్య కూర చిదంబరం జూలూరి గౌరీ శంకర్ తంగళ్లపల్లి పొత్తూరి సుబ్బారావు జల్దీ విద్యాదర్ పెద్దూరి వెంకట దాసు అన్నందా చారి సలీమా కోయి కోటేశ్వర్ రావు వాసు...తదితరులు కవులు జర్నలిస్టులు తంగిరా లకు ఘన నివాళ్ళు అర్పించారు. నవ తెలంగాణ సిబ్బంది పాల్గొన్నారు. మీర్ పేట ఏ ఆర్ సీ ఐ వద్ద తంగిరాల అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో తంగిరా ల అభిమానులు బంధువులు పాల్గొన్నారు.

# కట్టా జోసెఫ్నేకు డాక్టరేట్!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్: కట్టా జోసెఫ్నే భరత నాట్య గురువు. బ్లూమింగ్ డేల్ నాట్యా లయ కళ రంగం లో డాక్టరేట్ సాధిం చారు. నాట్యా రంగం లో విశేష ప్రతిభ చూపారు. నాట్య గురువుగా ఆమె విజయవంత మయ్యారు ఎందరో శిష్యులను ఆమె తయారు చేశారు. తనకు డాక్టరేట్ రావడం పట్ల జోసెఫ్నే ఆనందం వ్యక్తం చేశారు.

# స్మార్ట్ హెల్త్...!!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్మార్ట్‌వెల్త్ తొమ్మిది ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి వచ్చింది ముంబై: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన స్మార్ట్‌వెల్త్ యాప్‌ను ఇటీవల అప్‌డేట్ చేయడంతో, పెట్టుబడులు మరింత సులభంగా, వ్యక్తిగతంగా మారాయి. ఈ యాప్ ఇప్పుడు హిందీ, మరాఠీ, గుజరాతీ, పంజాబీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం మరియు బెంగాలీ సహా తొమ్మిది భాషలకు మద్దతు ఇస్తుంది. దీనితో వినియోగదారులు తమకు నచ్చిన భాషలో పెట్టుబడులు పెట్టడం, పోర్ట్‌ఫోలియోలను ట్రాక్ చేయడం, నిర్వహించడం మరియు వ్యక్తిగత ఆర్థిక సలహాలను పొందడం వంటివి చేయవచ్చు. ప్రాంతీయ భాషల్లో పూర్తిస్థాయిలో సేవలు అందించే మొదటి వెల్త్ ప్లాట్‌ఫామ్‌లలో స్మార్ట్‌వెల్త్ ఒకటి. వినియోగదారులు తమకు నచ్చిన భాషను ఎప్పుడైనా మార్చుకోవచ్చు. ముఖ్యంగా టైర్-II%, టైంY-III నగరాల్లోని పెట్టుబడిదారులకు పెట్టుబడి సేవలు మరింత వ్యక్తిగతంగా మరియు సులభంగా ఉండేలా ఈ అప్‌డేట్ రూపొందించబడింది. ఈ నగరాల్లో భాష ఒక ప్రధాన అవరోధంగా ఉంది. "ఇప్పుడు, మీరు మీ పెట్టుబడులను మీ స్వంత భాషలో నిర్వహించుకోవచ్చు. ఎందుకంటే ఆర్థిక స్వాతంత్ర్యం అర్థం చేసుకోవడం నుండే మొదలవుతుంది" అని బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. స్మార్ట్‌వెల్త్ యాప్ మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్ మరియు డీమ్యాట్ హెూల్డింగ్స్‌కు సంబంధించిన వివరాలను ఒకే చోట చూపిస్తుంది. ఈ లాంచ్‌తో రిలేషన్‌షిప్ మేనేజర్‌లు, బ్రాంచ్ సిబ్బంది కూడా తమ మాతృభాషలో కొత్త వినియోగదారులను చేర్చుకోవడానికి మరియు యాప్ ఫీచర్లను వివరించడానికి సులభంగా ఉంటుంది. ఇటీవల, బ్యాంక్ స్మార్ట్‌వెల్త్ యాప్‌లో క్యాపిటల్ గెయిన్స్ మరియు లాసెస్ రిపోర్ట్‌ను అందించడం ప్రారంభించింది. ఇది పెట్టుబడులను ట్రాక్ చేయడం మరియు పన్ను ప్రణాళికను సులభతరం చేస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్మార్ట్‌వెల్త్ ప్లాట్‌ఫామ్ కాకుండా బయట చేసిన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులపై కూడా క్యాపిటల్ గెయిన్స్‌ను ట్రాక్ చేయవచ్చు. ఈ సమగ్ర నివేదికతో, వినియోగదారులు తమ పెట్టుబడి పనితీరును ఒకే చోట చూడవచ్చు. వినియోగదారులు తమకు నచ్చిన తేదీల మధ్య కూడా నివేదికలను రూపొందించుకోవచ్చు. ఈ నివేదిక పోర్ట్‌ఫోలియో పనితీరుపై స్పష్టమైన అవగాహన కల్పిస్తుంది, తద్వారా మెరుగైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవచ్చు.

# ఖజానా జ్యువెలరీ దొంగలు దొరికారు....ఇద్దరు అరెస్టు

▶▶ 10 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు ▶▶ కేసు విషయాలను వెల్లడించిన డీసీపీ వినీత్ కుమార్




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి బులెట్లు, నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ దోపిడిలో మొత్తం ఏడుగురు పాల్గొన్నారు. ఇందులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ ఏడుగురు బీహార్ కి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరిపై బీహార్‌లో 4,5 కేసులు నమోదు అయ్యాయని, ఒక నిందితుడిపై 10 కేసులు ఉన్నాయన్నారు. వీరి వద్ద నుండి 900 గ్రాముల వెండి ఆభరణాలు సీజ్ చేసామని డీసీపీ అన్నారు. 10 కేజీల వెండి ఆభరణాలు దోపిడీ చేశారని, దోపిడీ చేసేందుకు 20 రోజుల క్రితం నగరానికి వచ్చారని స్పష్టం చేశారు. ఆశిష్ కుమార్ సింగ్, దీపక్ కుమార్ సాహలను పూణేలో అరెస్ట్ చేసామన్నారు. వాళ్లు వెళ్లిన డైరెక్షన్స్ అంచనా వేసుకుని.. వారిని పుణే దగ్గర అరెస్ట్ చేశాం. విచారణలో వారు మిగతావారి పేర్లు కూడా చెప్పారు. 24 గంటల్లోనేవారిని గుర్తించాం. అరెస్టు చెయడానికి 48 గంటలు పట్టిందని తెలిపారు.బీహార్ నుండి ఆయుధాలను కొనుగోలు చేశారని, %ూ%1 మోటార్స్ నుండి సెకండ్ హ్యాండ్ బైక్స్ తీసుకున్నట్లు డీసీపీ తెలిపారు. వీరికి ఆశిష్, దీపక్‌లు ఈ ముఠాలకూ వసతి కల్పిచడమే కాకుండా.. రెక్కికి సహకరించారని అన్నారు. వీరందరూ దోపిడీలో కూడా పాల్గొన్నారని స్పష్టం చేశారు. మిగిలిన ఐదుగురు నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు. వెంటనే వారిని పట్టుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా జూవెలర్స్ షాప్స్ యజమానులకు పలు సూచనలు తెలిపారు. తెఫ్ట్ అలారం పెట్టుకోవాలన్నారు. బంగారం ఆభరణాలు ఉన్న షాపులకు తప్పకుండా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీని పెదట్టుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జావెలర్స్ షాప్ యజమానులకు డీసీపీ సూచనలు జారీ చేశారు.

# మల్లన్న స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్లన్న స్వామి దేవాలయంలో పరుష శ్రీనివాస్ యాదవ్, పరుష సత్యనారాయణ యాదవ్ దంపతులు ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్నాటక సూత్రధారి అయిన ఆ మహావిష్ణువు అవతారాల్లో ఒకటైన అవతారం శ్రీకృష్ణ అవతారం అని అన్నారు. లోక కల్యాణం కోసం కృష్ణుడిగా జన్మించిన నల్లనయ్య జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కృష్ణయ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాండు, మల్లేష్, బాల్రాజ్, బాల మల్లేష్, గోపాల్, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల అవగాహన ప్రచారం - ఏసీపి సైదయ్య




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : దేశవ్యాప్తంగా జరుగుతున్న మాదకద్రవ్యాల అవగాహన ప్రచారాన్ని దృష్టిలో ఉంచుకుని, సికింద్రాబాద్‌లోని పాన్ బజార్‌లోని బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో శనివారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని మహంకాళి డివిజన్ ఏసిపి ఎస్. సైదయ్య, పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. పరశురామ్‌తో కలిసి నిర్వహించారు. వారు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై అవగాహన కల్పించారు మరియు తప్పుడు మార్గాన్ని ఎంచుకోకుండా ఆరోగ్యకరమైన మరియు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని వారిని ప్రోత్సహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. మాంకాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మరియు సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ



హయత్ నగర్, మేజర్ న్యూస్: చతిస్గడ్ కు చెందిన ఫారెన్ అనే మహిళ శనివారం పురిటినొప్పులతో హయత్ నగర్ పిహెచ్సి కి వెళ్లగా వారు కోటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో 108 కి కాల్ చేయగా ఉరినొప్పులతో బాధపడుతున్న సదరు మహిళలు కోటి ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గం మధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది ఎస్.కె అంజాద్ అంబులెన్స్ లో డెలివరీ చేశాడు. ఆడ బిడ్డకు జన్మనివ్వడంతో తల్లిని బిడ్డను వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని రంజాన్, డ్రైవర్ రాముడు తెలిపారు.

# మానవత్వానికి ప్రతీక మదర్ థెరీసా : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మదర్ థెరీసా అంటే మానవత్వానికి ప్రతీక అని, సమాజంలో మానవత్వం పరిమళించే విధంగా కమిటీ స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వహించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నిజాం పేట్ రాజీవ్ గృహకల్ప మదర్ థెరీసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సంరక్షణలో ఎన్నుకున్నారు. కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పోచారం ప్రభాకర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీగా మన్నెపల్లి నర్సింగరావు, అధ్యక్షుడిగా సలాది శివ, ఉపాధ్యక్షుడిగా ఎం మూర్తి, జనరల్ సెక్రెటరీగా వై దాలినాయుడు, పితాని శ్రీనివాసరావు, కోశా ధికారులుగా ఏ శ్రీనివాసరావు, (అద్దంకి), పి శ్రీని వాసరావు, జాయింట్ సెక్రటరీలుగా ఏ నాగ భూషణం, పాల శ్రీనివాసరావు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా పి బుజ్జిలు నియమి తులయ్యారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలం పాటు కొనసాగే ఈ కమిటీ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు అండగా నిలబడేందుకు కృషి చేయాలని సూచించారు. మదర్ థెరీసా జయంతి రోజైనా ఆగస్టు 26న మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆరోగ్య ప్రయోజనం చేకూరుస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ ఏడాది కూడా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులకు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

రాగ నాట్యాలయ డైరెక్టర్ రాగరంజని- ఆర్ట్స్ అఫ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏ టీ. శంకర్ రామన్ఆధ్వర్యం లో కల్చరల్ ఈవెంట్ గానసభలో శనివారం త్యాగరాయ గానసభలో నిర్వహించారు. వంశీ రామరాజు డా. సి ఎన్ గోపీ నాథ్ డా. సముద్రాల వేణుగోపాలా చారి డా. శంకర్ రామి శెట్టి శంకర్ రామన్ అతిథులు గా హాజరయ్యారు.రాగ నాట్యాలయ డైరెక్టర్ రాగ రంజని ఈ వేడుకలను నిర్వహింక్వారు..రాగ నాట్యాలయ బాలలు ఇతర నాట్యా గురువుల బాలల నాట్య ప్రదర్శన జరిగింది.
:ముషీరాబాద్ మేజర్ న్యూస్




సూర్య
www.suryaa.com
హెల్పర్స్ కావలెను
ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# స్టార్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్టార్ గ్లోబల్ స్కూల్ సైట్ -3 లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్వేచ్ఛను గౌరవించడం, భవిష్యత్తును ప్రేరేపించడం అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ %డ% కరస్పాండెంట్ వసీమున్నీసా మాట్లాడుతూ మన విద్యార్థులు విభిన్న రాష్ట్రాలు, సంస్కృతులు, నేపథ్యాల నుండి వచ్చినా ఈ పాఠశాల ప్రాంగణంలో ఐక్యంగా ఉంటారు. వారే భారతదేశ భవిష్యత్తు. స్వాతంత్ర్యం అంటే కేవలం ఒక రోజు వేడుక కాదు, మన చరిత్రను అర్థం చేసుకొని మూలాలతో అనుసంధానమవ్వడమే అసలు ఉద్దేశం"అన్నారు. గౌరవ అతిథులుగా ప్రేరణాత్మక వక్త సయ్యద్ ఫహీమ్, న్యాయవాది హుస్నా ఖాన్, మనస్తత్వవేత్త సుమయ్యపొల్గొని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. సయ్యద్ ఫహీమ్ విద్యార్థులను లక్ష్యసాధన కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. సుమయ్య ఫిర్దౌస్ హుస్సేన్ తల్లిదండ్రుల ప్రాధాన్యతను వివరిస్తూ, విద్యార్థుల్లో మొండితనం, స్క్రీన్ వ్యసనాన్ని తగ్గించే మార్గాలపై చర్చించారు. విద్యార్థులు నృత్యాలు, జాతీయ చిహ్నాల ప్రదర్శనలు, ప్రసంగాలు, "భారత్ ఏక్ కథ" నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. తల్లిదండ్రులు కూడా ఈ వేడుకలో పాల్గొని, విద్యార్థుల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ దృశ్య విందు విద్యార్థులకు మాత్రమే కాక తల్లిదండ్రులకు కూడా ఒక గొప్ప అనుభూతిగా నిలిచింది అని విద్యా %డ% ఈవెంట్ కోఆర్డినేటర్ రక్షంద తెలిపారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కాజిగిరిలో పేరెన్నిక గన్న జీడి కుటుంబ సభ్యులు అందరూ కలిసి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి సుదర్శన్ గౌడ్, జీడి బాలచందర్ గౌడ్, జీడి సంపత్ గౌడ్ , జీడి చరణ్ జిత్ గౌడ్ తో పాటు జీడి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి వేడుకలు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణానగర్‌లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో స్వాతంత్ర దినోత్సవం, కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శిరీష శంకర్ దంపతులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, సాంప్రదాయ విలువలను ప్రతిబింబించే సందేశాలను అందించారు. చైర్మన్ శిరీష స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు చూపిన మార్గంలో నడిచి దేశాన్ని విశ్వంలో గొప్ప దేశంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే శ్రీకృష్ణాష్టమి ప్రాధాన్యతను వివరించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ సింధూర్'లో జవాన్లు ప్రదర్శించిన ధైర్యసాహసాలను ప్రతిబింబించే ప్రదర్శన జరిగింది. కో-కరిక్యులర్ కార్యకలాపాల్లో విజయం సాధించిన వారికి చైర్మన్ శిరీష మేడం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అసోసియేషన్ లో 79వ స్వతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బాలింగం హజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,అసోసియేషన్ సభ్యులు డి.సంతోష్ కుమార్, బిక్షపతి, రాజు,




వెంకటేష్, మురళి, నరేష్, సాయి, నరసింహ, ప్రవీణ్, శేఖర్, దేవేందర్, ప్రశాంత్, లక్కీ, ధర్మ తదితరులు పాల్గొన్నారు. -మల్కాజిగిరి,మేజర్ న్యూస్

మౌలాలి హనుమాన్ నగర్ లోని అరబియా ఫైజుల్ ఉలూమ్ కరస్పాండెంట్ మహమ్మద్ ముంతాజ్ ఆహ్వానం మేరకు ఉల్ఫత్ నగర్ కాలనీ అధ్యక్షుడు, మజీద్ కమిటీ అధ్యక్షు డు హబీబుద్దీన్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహ్మద్ సాధిక్, మహ్మద్ షౌకత్, మహ్మద్ షరీఫ్, మహ్మద్ సజ్జాద్, మహ్మద్ సోహైల్ పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్:

# శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత 79వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని శ్రీ కృష్ణ నగర్ లో శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు చేస్తున్న కార్యకరమాల పట్ల అభినందనలు తెలిపి అందరితో మాట్లాడారు. కార్యక్రమం లో సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, ఎస్.శ్రీనివాస్ రావు, ఏ. సూర్య రావు, పి.బుజ్జి, ఎస్. రాజారావు, పి. ప్రసాద్ బాబు, కే.సాయి, పి.శ్రీనివాస్ రావు, మురళి, యతిరాజ్, అనిల్, సాయి, శ్రీకాంత్, సర్వరావు, పెరుక రవి, నవీన్, మున్ని, రమేష్, చందు, రాజా, రాజేష్, భరత్, చంటి, శ్రవణ్, సుధీర్, రాము తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో పింక్ పవర్ రన్ 2.0 ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్:స్తన క్యాన్సర్ అవగాహన కోసం నిర్వహించే పింక్ పవర్ రన్ 2.0 కార్యక్రమాన్ని ప్రకటించేందుకు సుధా రెడ్డి ఫౌండేషన్ మెయిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్లో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మిస్ వరల్డ్ 2025గా ఎంపికైన ఒపల్ సుచాటా చువాంగ్‌స్రి (బ్రెస్ట్ క్యాన్సర్ నుండి బయటపడి, ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న గ్లోబల్ అడ్వకేట్) పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా మిస్ ఏషియా 2025 కృష్ణ గ్రావిడెజ్ హాజరయ్యారు హైదరాబాద్‌లోని స్తన క్యాన్సర్ అవగాహనకు చిహ్నంగా నిలిచే ఈ రెండవ ఎడిషన్ కార్యక్రమం ద్వారా ప్రారంభ దశలోనే గుర్తింపు, మహిళల ఆరోగ్యం ప్రాధాన్యతపై విస్తృత ప్రచారం జరపాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సుధా రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి సుధా రెడ్డి ఆతిథ్యమిచ్చారు. మేల్ ఫౌండేషన్ సీఎస్ఆర్ భాగస్వామిగా వ్యవహరించింది. మనమంతా కలిసికట్టుగా పరిగెత్తితేనే, స్తన క్యాన్సర్ లేని భవిష్యత్తు సాధ్యం" అని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# జూనియర్ ఆర్టిస్టులకు నిత్యావసర సరుకులు అందించిన నిర్మాత చదలవాడ శ్రీనివాస్ రావు

## జూనియర్ ఆర్టిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన అనిల్ కుమార్ వల్లభనేని, అమ్మిరాజు, అలగ్జాండర్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలుగు సినీ జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యాతిథులుగా యూనియన్ సెక్రటరీ అయిన ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, ఫెడరేషన్ కార్యదర్శి అమ్మిరాజు. కోశాధికారి అలగ్జాండర్ పాల్గొన్నారు. గత 13 రోజులుగా షూటింగ్ లు బంద్ కావడం తో జూనియర్ ఆర్టిస్ట్ ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో యూనియన్ అధ్యక్షులు స్వామి గౌడ్, కార్యదర్శి అనిల్ కుమార్ వల్లభనేని విజ్ఞప్తి మేరకు ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాస్ రావు 450 మంది జూనియర్ ఆర్టిస్టు లకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నిర్మాత చదలవాడ శ్రీనివాస్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో వివిధ యూనియన్ జనరల్ కౌన్సిల్ మెంబర్స్, సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలగోకులం అధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు - పాల్గొన్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగానికి చెందిన 'బాలగోకులం' వారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆనందబాగ్ అష్టభుజా దేవి ఆలయం నుండి ఆనంద్ బాగ్ చౌరస్తా మీదు గా తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మల్కాజిగిరి డివిజన్ కార్పొరేట ర్ శ్రవణ్ మాట్లాడుతూ, కృష్ణ భగవానుడు జగత్ గురువై హైందవ జాతికి, సకల మాన వాళికి ఎలా బతకాలో నేర్పించారన్నారు. పిల్లలు, పెద్దలు ఎంతో ఇష్టంగా జరుపుకునే శ్రీ కృష్ణాష్టమి పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో విపిన్, సత్యప్రసాద్, జూలూరి శ్రీనివాస్, దీప, బక్క నాగరాజ్, కౌశిక్, భక్తులు పాల్గొన్నారు.



## జుమ్మెరాత్‌బజార్ చుడిబజార్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జుమ్మెరాత్‌బజార్‌లోని హుంట్‌వాడి ప్రాంతంలోగల శ్రీవేంకటేశ్వర క్లీనిక్‌వద్ద ప్రముఖ సంఘ సేవకులు డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ జాతీయ జెండాను ఏగురవేసి,జాతీయ గీతాన్ని ఆలపించి, అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. సీనియర్ నాయకులు రాంనారాయణ్ యాదవ్, కె.డి. దినేష్,డి.గోపాల్‌రావు, సోమశేఖర్,ప్రధ్యుమ్నాయం మిశ్రా,చిన్న,ధీరజ్ శర్మ,గౌతమ్,ఆయుష్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు





హయత్ నగర్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మనసురాబాద్ డివిజన్ యాదవ సోదరుల ఆహ్వానం మేరకు డివిజన్ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్స్ పక్కన ఉన్న శ్రీకృష్ణదేవాలయానికి బి.ఆర్.ఎస్ పార్టీ మనసురాబాద్ డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీరారెడ్డి విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడి పరమాత్ముడి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బుల్లు యాదయ్య యాదవ్, కేశపోయిన మల్లేష్ యాదవ్, రవి యాదవ్, యాదవ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యనగర్ కాలనీ అధ్యక్షులుగా జిట్టా సంజీవరెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జిట్టా సంజీవరెడ్డి ఎన్నిక య్యారు. కాలనీలో జరిగిన సమావేశంలో కాలనీ వాసులు కాలనీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్య క్షులుగా జిట్టా సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పున్న యాద య్య, ఆర్థిక కార్యదర్శిగా చంద్ర శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నందికొండ వెంకట్‌రెడ్డి, యం. వినోద్, సహాయ కార్యదర్శులుగా కళ్లెం చంద్రశేకర్‌రెడ్డి, శివరాజ్,, సాంస్కృతిక కార్యదర్శిగా భూపాల్‌రెడ్డి, సలహాదారులుగా జనార్ధన్‌రెడ్డి, కీసరి మోహన్‌రెడ్డిలు లీగల్ అడ్వైజర్‌గా కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అద్యక్షులు సంజీవరెడ్డి మాట్టాడుతూ కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### జైత్వారంలో సంపర్క అభియాన్ కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్‌మోర్చ రాష్ట్ర నాయకులు కృష్ణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డిలు పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జైత్వారంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలన్నదే బీజేపీ లక్ష్యమని, కేంద్రం బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో పథకాలపై అవగాన కల్పించే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగురవేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మండల కార్యదర్శి చిలుకల రఘునందన్, చంద్రారెడ్డి, కుమ్మరి నర్సింహ, మధకర్, నవీన్, తాళ్ల నరేందర్, అంజనేయులు, పాండు,రేవంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చె న్నగారి లక్ష్మారెడ్డి ప్రోత్సాహంతో 9 లక్షల విలువగల 77 ఎల్ఈడీ వీది దీపాలు, రెండు ఐమాక్స్ లైట్లు అందించడం జరిగింది.శనివారం నాయకులు ప్రారంభిస్తూ... రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకెళ్తుందని తెలిపారు. లైట్స్ అందించడం ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి శ్రీధర్ బాబు,

## శ్రీచైతన్య కో ఐపిఎల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక మణికొండలోని శ్రీచైతన్య కో ఐపిఎల్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ప్రిన్సిపాల్ తేజస్విని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్, నేతాజీల చిత్రపటాలకు పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, నేడు మన భారత దేశం ప్రపంచ చిత్రపటంలో అగ్రభాగాన నిలిచి ఇతర దేశాలకు అభివృద్ధిలోనూ, పరిపాలన లోనూ ఆదర్శంగా నిలుస్తున్నదని, భారత దేశ బంగరు భవిత యువత చేతుల్లోనే ఉందని, మనమందరం నవభారత నిర్మాణానికి కదంతొక్కి కదలాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పలువురు అధ్యాపకులు స్వాతంత్ర్య దిన ప్రాధాన్యతను తెలియపరిచే ఉపన్యాసాలు చేశారు. ఈకార్యక్రమంలో జోనల్ డీన్ ఆంజనేయులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, పిఇటిలు పాల్గొన్నారు.

## నవ భారత సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జియాగూడ ఇమాంపురాలోని నవ భారత సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యానారాయణ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు జి. వినయ్‌కుమార్,వై.జశ్వంత్‌కుమార్,ఎం.మహేష్‌బాబు,జి.మహేందర్,ఎం.సురేం దర్,సి. సత్యనారాయణ,సి.శ్రీను,ఎం.దర్శన్,ఏ.గౌతమ్,ఎస్.అర్జున్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి అవంతిబాయి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃస్వాతంత్ర్య సమరయోధురాలు వీర వనీత రాణి అవంతిబాయి 194వ జయంతిని పురస్కరించుకుని,శనివారం జుమ్మెరాత్‌బజార్ చౌరస్తావద్ద గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి, రాణి అవంతిబాయి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు,సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమన్‌గల్ బంద్‌ను విజయవంతం చేద్దాం

### టిఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): మార్వాడీ వ్యాపారస్థులకు వ్యతి రేఖంగా ఆమన్‌గల్ పట్టణంలో ఈ నెల 18న స్థానిక వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమన్‌గల్ పట్టణంలో స్థానిక వ్యాపారులంతా కలసి ఉద్యమంలా మార్వాడీ వ్యాపారుస్థులు గో బ్యాక్